జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు:కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విశ్వావసునామ తెలుగు సంవత్సరాది ఉగాది, అలాగే పవిత్ర రంజాన్ పండుగలను భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, ఆరోగ్య సౌభాగ్యాలను నింపాలని కోరుకుంటూ.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శనివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ ఉగాది మరియు రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఉన్న ప్రత్యేకతను పేర్కొంటూ, ఆరు రుచుల కలయికగా రూపొందించే ఉగాది పచ్చడి మన జీవన తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. పవిత్రత, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేళవింపే రంజాన్ పర్వదినమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం త్యాగం, సహనశీలత, మానవతా విలువలను ప్రతిబింబిస్తుందని, ముస్లిం సోదరులు దీన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 30 మార్చి, 2025 | 8 పేజీలు

జిల్లాలో తాగునీటి సమస్య ఉండకూడదు:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య ఉండకూడదని, ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకటో తారీకు పింఛన్ల పంపిణీకి సిద్ధంగా ఉండాలని, జిల్లాలో పదివేల ఎకరాలలో పచ్చగడ్డి పండించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ శాఖ సిబ్బంది, తదితరులతో వేసవి కాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పీజీ ఆర్ ఎస్ ద్వారా వచ్చే అర్జీల పరిష్కారాలు, పల్లె పండుగ పనులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు, ఎన్టీఆర్ హౌసింగ్ పథకం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత శాఖ జిల్లా అధికారులు ఎంపీడీవోలు శాఖల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో డయేరియాకు గురికాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నీటి సదుపాయం ఉండే చోట్లలో సరైన విధంగా క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీపై సమీక్షిస్తూ ఈనెల 30,31 తేదీలు బ్యాంకు సెలవులు ఉన్నందున ఈరోజే నగదును తీసుకొని పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఒకటో తారీకు ఉదయం 7గంటల నుండి పంపిణీ జరగాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో పదివేల ఎకరాలలో పచ్చగడ్డి పండించాలని, కనీసం రెండు మండలాలు ఈ ప్రక్రియను ఎస్ హెచ్ జి లతో సమన్వయం చేసుకొని పండించి ఎంత ఆదాయం వస్తుందో చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంతో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

రాష్ట్ర రవాణా,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: సీసీ రోడ్ల నిర్మాణంతో పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర రవాణా,యువజన,క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన పలు గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. మండలకేంద్రంలోని పక్కీరారెడ్డి గారి పల్లెలో రూ.10 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు,చిలకలూరిపేటలో రూ.9 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు,అలాగే అరవీడు గ్రామం గాండ్లపల్లెలో రూ.9 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో అధిక నిధులు ఖర్చు చేసి ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించి గ్రామాల రూపురేఖలు మారుస్తామన్నారు.సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టే గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ విషయాన్ని గుత్తేదారులు దృష్టిలో ఉంచుకొని ప్రతి పనిని నాణ్యతతో చేపట్టాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు,డ్రైనేజీ, కాలవలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. చివరగా గాండ్లపల్లె జడ్పీ హైస్కూల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆయన నాడు నేడు పనులపై ఆరా తీశారు.పెండింగ్ లో ఉన్న పనులను ఎందుకు పూర్తి చెయ్యలేదని ప్రశ్నించారు. అంతేగాక పాఠశాల ప్రహరీ గోడ,నీటి సమస్య పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

షడ్రుచుల సమ్మేళనం.. ఉగాది..

నేడు తెలుగు సంవత్సరాది

విశాలాంధ్ర-పులివెందుల: ఉగాది అనగానే పచ్చడి గుర్తొస్తుంది. షడ్రుచుల సమాహారంతో సుఖదుఃఖాలను సమానంగా తీసుకోవాలని సూచించే ఇది కాలాలకు అనుగుణంగా ఆరోగ్య సంరక్షణకూ తోడ్పడుతుంది. వసంతకాలంలో తగ్గే బలం పుంజుకునేలా, జబ్బులను ఎదుర్కొనేలా శరీరాన్ని తీర్చిదిద్దుతుంది. ఉగాది పండుగ నాడు సంప్రదాయంగా పచ్చడిని తింటుంటాం గానీ దీని ఆరోగ్య ప్రయోజనాల గురించి పెద్దగా తెలియదనే చెప్పుకోవాలి. ఇందులో వాడే దినుసులన్నీ ఔషధ గుణాలతో నిండినవే మరి. త్వరలో ఉగాది రానున్న ౖ నేపథ్యంలో వీటి ప్రయోజనాలను, నిత్య జీవితంలోనూ వాడుకునే తీరును అవగతం చేసుకుందాం. మానవ అంగిలి ద్వారా సాధారణంగా గుర్తించబడిన ఆరు ప్రాథమిక రుచులు ఉన్నాయి అవి: తీపి, పులుపు, లవణం, చేదు, వగరు, కారం. ప్రతి రుచికి సంక్షిప్తంగా తెలుసుకుంది. తీపి: తీపి తరచుగా చక్కెర లేదా తేనె రుచితో ముడిపడి ఉంటుంది. ఇది పండ్లు, డెజర్టు, క్యారెట్లు, చిలగడదుంపలు వంటి కొన్ని కూరగాయలలో చూడవచ్చు.

పులుపు: పులుపు పదునైన, ఆమ్ల రుచితో ఉంటుంది.ఇది సిట్రస్ పండ్లు (నిమ్మకాయలు, నారింజలు), వెనిగర్, పెరుగు వంటి పులియబెట్టిన ఉత్పత్తుల వంటి ఆహారాలలో ఉంటుంది. పులుపు రుచి కోసం సాధారణంగా చింతపండు, చింతకాయలను ఉపయోగిస్తారు.

ఉప్పదనం: ఉప్పు లేదా లవణం అనేది సోడియం క్లోరైడ్ ఉనికికి సంబంధించిన ఒక రుచి. ఇది సాధారణంగా బంగాళాదుంప చిప్స్, ఊరగాయల వంటి సాల్టెడ్ ఫుడ్స్లో కనిపిస్తుంది.

చేదు: చేదు అనేది వేప పూత, వేప ఆకులు, వేపకాయలు, వేప పుల్ల, కాకరకాయలు, కాఫీ, డార్క్ చాక్లెట్, కొన్ని ఆకు కూరలు, కొన్ని మందులలో గుర్తించదగిన రుచి. చేదు తరచుగా ప్రకృతిలో విషపూరిత పదార్థాలతో సంబంధం కలిగి ఉంటుంది.

వగరు: వగరు అనేది మామిడి పిందెలలో గుర్తించదగిన రుచి.

కారం: కారం అనేది మిరపకాయలలో, మిరియాలలో గుర్తించదగిన రుచి. వ్యక్తులు, సాంస్కృతిక నేపథ్యాల మధ్య అభిరుచి ప్రాధాన్యతలు మారవచ్చు, కొంతమంది వ్యక్తులు కొన్ని రుచులకు భిన్నమైన సున్నితత్వం లేదా ప్రాధాన్యతలను కలిగి ఉండవచ్చు. మమతల పరిమళాలు పంచే ప్రసవాలతో ఆహ్లాదకరమైన వాతావరణం. కష్టాల వడగాడ్పులకు చలించక చైత్రంలో తరువుల్లా స్థిరంగా నిలవడమే లక్ష్యం. ..ఒక్కోసారి ఆశల ఆకులు రాలినా మళ్లీ చిగురు తొడుగుతుందనే ధీమా, నవ జీవితానికదే నాంది, మరెన్నో ఉగాదులకు పునాది. చైత్ర మాసంలో ప్రకృతి సప్త వర్ణ శోభితం అవుతుంది. మోడువారిన తనువులు చిగురాకుల చీరలు చుట్టి హొయలు పోతాయి. అందాకా మూగబోయిన కోకిల గొంతు సవరించుకుని కిలకిలరాగాలు పలికిస్తుంది. పల్లవాలు సోయగాలు పోతే మల్లెలు మధుర పరిమళాలు వెదజల్లుతాయి. ఎటు చూసినా ఆనందాలు ఆహ్లాదాలతో హృద్యంగా ఉంటుంది. చైత్ర మాసాన్ని మధుమాసంగాను పిలుచుకుంటాం. మధువు అంటే తేనె. జీవితం తేనెలా అమృతతుల్యం కావాలనేది ఉగాది పండుగ ఆంతర్యం.

మదనపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ 2024 2025 రెండవ సాధన మహాజన సభ ఎన్ వి ఆర్ కళ్యాణ మండపంలో బ్యాంక్ అధ్యక్షులు నాదెండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో . సభ్యుల ముందు సీఈవో బ్యాంకు యొక్క తీర్మానాలను ప్రవేశపెట్టగా సభ్యులు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం అధ్యక్షులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మన అందరిదని దీనికి కాపాడుకోవాల్సిన బాధ్యత మదనపల్లి ప్రజలపై ఉందన్నారు. బ్రిటిష్ కాలంలో అప్పటి చట్టాలు అనుకూలంగా గంగారావు పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో 1924లో స్థాపించాలని. అప్పటినుంచి అంచలంచెలుగ ఎదిగి నేడు 150 కోట్లకు పెట్టబడుల తో ముందుకు వెళుతున్నారు అంతేకాకుండా మదనపల్లి నుంచి బ్యాంక్ యొక్క వ్యాపార పరిధిని రాయలసీమ ప్రాంతానికి విస్తరించేలా సంబంధించిన అధికారులకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. బ్యాంక్ నందు డిపాజిట్లు 90.55 కోట్లుగా ఉండగా రావలసిన అప్పులు 64.53 ఉన్నాయని బ్యాంకు యొక్క సొంత నిధులు12.11 కోట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఒక రూపాయి వడ్డీతోనే ప్రజలకు అనేక రకాల అప్పులను అందిస్తున్నామన్నారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని నూట ఒకటో సంవత్సరంలో అడుగుపెట్టడంతో మే నెలలో శత సంవత్సర సంబరాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తామని ఆ సంబరాలకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యే తో పాటు మంత్రులను వివిధ పట్టణాలలో ఉన్న టౌన్ బ్యాంక్ సి ఓ లను ఆహ్వానిస్తామని తెలిపారు. ప్రస్తుతం మన బ్యాంకులో మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం కూడా కల్పించామన్నారు వ్యాపారవేత్తలకు బంగారు నగలపై డైలీ లోన్ టర్ములోన్ ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం కొనసాగిస్తున్నమన్నారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కర్(మహర్షి)డైరెక్టర్లు నాదెండ్ల శివన్న, ముక్తియార్, సర్దార్, పసుపుపాడి రవి, భాస్కర్ ,సీఈవో ప్రసాద్ ప్రజలు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా అందించిన ఐస్ క్రీమ్ రవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 23వ డివిజన్ నందు కార్పొరేటర్ ఐస్ క్రీమ్ రవి ఆధ్వర్యంలో డివిజన్ ప్రజలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషా, కడప నగర మేయర్ కే.సురేష్ బాబు, కమలాపురం ఇన్చార్జ్ నరేన్ రామాంజనేయులు రెడ్డిలు హాజరై మాట్లాడుతూ కడపలో కుల మతాలకు అతీతంగా పండగలు జరుపుకుంటున్నారని అలాగే ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందించడం సంతోషదగ్గ విషయమన్నారు. ఇలాగే ప్రతి పండుగకు ఐస్ క్రీమ్ రవి తన డివిజన్‌లోని ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రెడ్డి ప్రసాద్, మహమ్మద్ షఫీ, సుబ్బరాయుడు, మహిళా జిల్లా అధ్యక్షురాలు టిపి వెంకటసుబ్బమ్మ, నాయకులు ఎల్లారెడ్డి, శంకరాపురం సింధు తదితరులు పాల్గొన్నారు.

ముక్కా సాయివికాస్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం పుల్లంపేట మండలంలోని టి కమ్మపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్రనాయుడు కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ని గజమాలతో ఘన సన్మానించారు.కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లకు అందరికి పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మండల ఉపాధ్యక్షులు కాకర్ల చంద్రశేఖర్ నాయుడు,ముమ్మినేని విజయ్ కుమార్, కార్యకర్తలు, మహిళలు, జనసేనపార్టీ నాయకులు కుప్పాల మల్లిఖార్జున, మోడెం ఈశ్వరయ్య తదితరులు పాల్గొని సాయి వికాస్ రెడ్డి ని అభినందించారు.

టిడిపి మేనిఫెస్టో ద్వారా రాష్ట్ర అభివృద్ధి

కల్లుగీతశాఖ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరావెంకట నరసయ్య

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట బజారు వీధిలో సాయిబాబా దేవాలయం వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి కార్యక్రమానికి హాజరైన అందరికీ స్వీట్ కూల్ డ్రింక్స్ అందించడం జరిగింది. కార్యక్రమంలో కల్లుగీత శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో బడుగు బలహీన వర్గాల వారు అల్పసంఖ్యాక వర్గాల వారు ఎస్సీ ఎస్టీ వర్గాల వారు తీవ్రంగా అనక్కొక్కుబడి ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు దాడులు అలాగే అరాచక పరిస్థితులు దశాబ్దాల తరబడి కొనసాగడంతో ఈ పార్టీ ఆవిర్భావం జరగడం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల లోపే టిడిపి అధికారుల్లోకి రావడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయాల మేరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు పామూరు సుబ్రహ్మణ్యం మామిళ్ల ఈశ్వరయ్య, రాజంపేట పార్లమెంట్ పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మోదుగుల నరసింహులు, మాజీ ఎంపీటీసీలు ఓబెనింగ్ సుబ్బమ్మ మహబూబ్ సుభాన్, మాజీ సర్పంచులు మామిళ్ల శ్రీహరి మట్టంపల్లి నారాయణ మాధవరం మాజీ సర్పంచ్ భోగా శంకరయ్య, గంగ పేరూరు చెరువు సంఘం చైర్మన్ కట్ట వెంకటరమణ చిన్న కొత్తపల్లి తెలుగుదేశం నాయకులు కట్టా సుబ్బరాయుడు పల్మూరు,శ్రీరాములు మట్టంపల్లి టిడిపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి గంగా పేరు నాయకులు కృష్ణారెడ్డి ప్రతాపరెడ్డి మల్కాట్పల్లి శ్రీనివాస్ రెడ్డి గొల్లపల్లి పంచాయతీ సీనియర్ నాయకుడు చందు వాయి సుబ్బారెడ్డి ,మండల టిడిపి సీనియర్ నాయకులు బివి రమణ పసుపులేటి వెంకటరమణ బాలమున్నయ్య మామిళ్ళ రామకృష్ణయ్య, ఉగ్గు రారపు వెంకటరమణ, కుప్ప రాజయ్య, ఒంటిమిట్ట ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ చాంద్ బాషా ఉర్దూ స్కూల్ చైర్మన్ షేక్ ఖాదర్ బాషా, సత్తార్ భాష మాధవరం దేశం నాయకులు కందుల కన్నా, మహేంద్ర చిన్న రాజా సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట చిన్న కొత్తపల్లి మాధవరం కొండమసుపల్లి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి కార్యకర్తలను తరలించడంలో, కట్ట సుబ్బరాయుడు మహేంద్ర కందుల కన్నా మఠం రాజు షేక్ ఖాదర్ బాషా తదితరుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించేలా విధులు నిర్వర్తించాలి:ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెంపొందించేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ జిల్లా ను గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల రహితంగా చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గంజాయి సేవించే అవకాశం ఉన్న శివారు ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, అలాగే బెట్టింగ్ యాప్స్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాలను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, గతంలో ప్రమాదాలు జరిగిన బ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధాబాలు, హొటళ్ళు, లాడ్జిలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలూ, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి గస్తీ ని పెంచాలని ఆదేశించారు. గతంలో చోరీ కేసుల్లో సొత్తు త్వరితగతిన రికవరీ చేయాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని, మరోమారు నేరాలకు పాల్పడకుండా చూడాలని తెలిపారు. నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లోని ముళ్లపొదలను తొలగించేలా సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు పాల్గొన్నారు.

బిఆర్ అంబేడ్కర్ గురుకుల పరీక్ష తేదీ మార్పు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష తేదీ మార్పు చేసినట్లు బ్రహ్మంగారిమఠం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ నెల 6వ తేదీన జరగాల్సిన పరీక్ష కొన్ని కారణాల వలన మార్పు చేశారని ఆ పరీక్షను 13వ ఆదివారం రోజుకు నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. 5వ తరగతి పరీక్ష ఉదయం,అలాగే ఇంటర్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం ఉంటుందన్నారు.ఈ విషయాన్ని దరఖాస్తుదారులు గమనించాలని ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బొల్లు రామ్మోహన్ మూర్తి, అశోక్, గురు రత్నం శ్రీనివాసులు, పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- అట్లూరు: మండలంలోని కొండూరు గ్రామం బస్టాండ్ కూడలిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వారి తనయుడు యువ నాయకుడు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీగా కేక్ కట్ చేసి టిడిపి పార్టీ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి కోసం అన్న నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించి పేద బలహీన వర్గాలకు న్యాయం చేశార న్నారు. ఈ కార్యక్రమంలో మం డల కార్యకర్తలు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి, సీని యర్ జర్నలిస్ట్ కుడమల చిన్నపరెడ్డి, పి రాజారెడ్డి, బి రామకృష్ణారెడ్డి, బుర్రి రాజా యాదవ్, బత్తల వెంకట సుబ్బ య్య, పెద్దలపల్లినరసింహులు,నేలటూరిఆది కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం -కేసు నమోదు

విశాలాంధ్ర -మైలవరం : మండల కేంద్రమైన మైలవరం గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం కావడం తో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి శనివారం సాయంత్రం విలేకరులకు తెలిపారు.మైలవరం లో నివాసముంటున్న గద్దె గురు ప్రసాద్ వయసు 27సం, తండ్రి మునిశేఖర్ కులం యాదవ వృత్తిలో వుంటూ తొర్రవేముల సబ్ స్టేషన్ లో కాంట్రాక్ట్ లో విధులు నిర్వహిస్తుండగా ఇంటిలో సమస్యల వలన 27గురువారం వ తేదీన రాత్రి సుమారు 11 గంటలకు ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోవడంతో తన భార్య గద్దె మానస ఫిర్యాదు మేరకు ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు. ప్రసాద్ కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు..

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఒంటిమిట్ట మండలంలో అన్ని గ్రామ సీమల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట మండల హెడ్ క్వార్టర్ లోని జెండా బండ వద్ద 13 గ్రామపంచాయతీ కార్యకర్తలు నాయకులు సమక్షంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి తెలుగుదేశం జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మండల టిడిపి సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, రాజంపేట టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఎంవి రమణ, బూత్ కమిటీ కన్వీనర్ నాగరాజు, రామాంజనేయులు, పివి రమణ ,మాజీ సర్పంచ్ నరసింహులు ,వెంకటసుబ్బయ్య,గిరీష్ కుమార్, కే సుబ్బరాయుడు, శివ ,చింత గింజల సుబ్రహ్మణ్యం ,బడి చర్ల శ్రీనివాసులు, పత్తి సుబ్బరాయుడు, శ్రీనివాసరాజు, చిన్నారి, చంద్రపాల్ ,మధు ,కత్తి చంద్ర ,బూట్స్ శీను ,రోశయ్య ,పండు, శంకర్ ,శ్రీకాంత్ ,రాజేష్ ,రమేష్ ,చంద్రపాల్ రామయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు, రేపు పన్నులు స్వీకరిస్తాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను బకాయిలు చెల్లించడానికి మార్చి 31వరకే గడువు ఉండటంతో ఆస్థి పన్ను బకాయిల నందు వడ్డీపై 50శాతం రాయితీని పట్టణ ప్రజలు వినియోగించుట కొరకు సెలవు దినాలైన నేడు(ఉగాది), రేపు(రంజాన్) రోజులలో కూడ పురపాలక సంఘ కార్యాలయంలోని పురసేవ నందు ఉదయం 8గంటల నుండి రాత్రి 9గంటల వరకు పన్ను చెల్లింపులు స్వీకరించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రొద్దుటూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

జింకా సుబ్రమణ్యంకు రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేష్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానం చేసే రాష్ట్ర స్థాయి 2025 ఉగాది పురస్కారాలకు కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఎంపికయ్యారు. గత నాలుగున్నర దశాబ్దాలుగా అక్షర సేవ చేస్తున్న జింకా సుబ్రమణ్యం కడప జిల్లా కార్యదర్శిగా, పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శిగా, సాహిత్య కళాభారతి, కళాసాహితి మొదలగు సంస్థల ద్వారా వందల సంఖ్యలో సాహితీ సభలను నిర్వహించారు. పలువురు ప్రసిద్ధ అవధానుల అవధానాలలో పుచ్చకులుగా పాల్గొన్నారు. 100కుపైగా ఆకాశవాణిలో ప్రసంగాలు, కవితలు, సాహిత్య కార్యక్రమాలు ఇచ్చారు. ప్రొద్దుటూరులో సరస్వతి పుత్ర పుట్టపర్తి నారాయణాచార్యుల విగ్రహాన్ని, తెలుగు తల్లి విగ్రహాన్ని నిలబెట్టడమే కాక పుట్టపర్తి వారి పేరుతో గ్రంథాలయాన్ని కూడ నెలకొల్పారు. పలువురు కవులను ప్రోత్సహిస్తూ ఇటీవల వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శిగా మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. ఆయనకు పురసాకర్ం రావడం పట్ల సాహిత్య మిత్రులు అభినందనలు తెలిపారు.

విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

బీజేపీ నాయకులు గుర్రం కొండ రామాంజులు

విశాలాంధ్ర-గాలివీడు: విధి నిర్వహణలో ఉన్న విలేకరి అప్పాజీపై దాడి చేసి గాయపరచిన వారిపై వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు గుర్రంకొండ రామాంజులు,భరత్ చౌదరి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వార్తల సేకరణ కోసం వెళ్లిన విలేకరిపై దాడి చెయ్యడం అమానుషం అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వరధిలా పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న పాత్రికేయులకు అండగా ప్రభుత్వం నిలవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలను అమలులోకి తీసుకురావాలని కోరారు.

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 43సంవత్సరాల తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 43సంవత్సరాలు అయిన సంధర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలను వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరద

43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే వరద

మాట్లాడుతూ యుగపురుషుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు సరిగ్గా 43సంవత్సరాల క్రితం 29మార్చి 1982న తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రోజు అన్నారు. కూడు, గూడు, నీడ అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీ స్థాపించిన 9నెలల్లోనే అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మెన్ బొగ్గుల సుబ్బారెడ్డి, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

రంజాన్ సంధర్భంగా బట్టలు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 25వ వార్డు ఇన్‌చార్జ్ షేక్ ఖాదర్ ఆధ్వర్యంలో వార్డులోని దివ్యాంగులకు, పేద ముస్లింలకు బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది. శనివారం 25వ వార్డులో బట్టలు పంపిణీ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, షుక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

షోకాజు నోటీసుకు సమాధానం చెప్పండి

టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అధికారాన్ని దుర్వినియోగం చేశారని చట్టాన్ని అతిక్రమించి కాంట్రాక్టర్లలో అవినీతికి పాల్పడ్డాడు అంటూ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు సమాధానం ఇవ్వండి మాజీ మేయర్ అంటూ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఎంఎల్ఎ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారు బాధ్యతాయుతమైన పదవుల్లో కొనసాగడానికి వీలులేదని, త్వరలో మేయర్ మాజీ మేయర్ కాబోతున్నాడని పేర్కొన్నారు. దీనిని జీర్ణించుకోలేక ఎంఎల్ఎ మాధవి, తనపై అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. తాను ఎక్కడైన కబ్జాకు పాల్పడినట్లు నిరూపిస్తే దానిని ప్రభుత్వానికే రాసిస్తానని సవాలు విసిరారు. ఎపిలో ఎక్కాడ తమకు కాంట్రాక్ట్ పనులు లేవని చెప్పారు. ఎంఎల్ఎ మాధవి అవినీతిపై ప్రశ్నిస్తే కొత్త సాంప్రదాయినికి తెరలేపారని మేయర్ అనడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేటర్ సుబ్బారెడ్డి, నాయకులు జిలానీ బాష, ఖాజాపీర్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్లలో రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని రామచంద్ర రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో శనివారం తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ కలవకూరి రమణ నాయుడు, అలియాస్ లంబు రమణ ఆధ్వర్యంలో 300 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది. ఈ రంజాన్ తోఫాను ఎంపీటీసీ కల్వకూరి రమణా నాయుడు, అలియాస్ లంబు రమణ సంయుక్తంగా సహకరించడం జరిగింది. ముస్లింల కుటుంబాలకు రంజాన్ తోఫాను బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

సుదర్శన్ శర్మకు జాతీయ స్థాయి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విజయవాడ నగరంలోని ఠాగూర్ గ్రంధాలయంలో శుక్రవారం రాత్రి పద్మభూషణ్ గుర్రం జాషువా అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ పి యోహాన్ అద్వర్యంలో శ్రీవిశ్వావసు నామ ఉగాది పురస్కారాలను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరు కు చెందిన సీనియర్ పాత్రికేయులు, సంధ్యావందనం ఎడిటర్ బండాత్మకూరు సుదర్శన్ కు జాతీయ స్థాయి పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉగాది పురస్కారం లభించడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు.యోహన్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలకు శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి నిజాయితీ చాటుకున్నారు.

ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర- నందలూరు : కర్నూల్ రేంజి డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచన శనివారం ఏఎస్ఐ, మోసెస్, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ట్రాఫిక్ సమస్యలపై ఆటో డ్రైవర్లకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ విధిగా ఖాకీ చొక్కాలు ధరించి, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని ఎఎస్ఐ సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన పట్ల గమనిస్తూ చెడు అలవాట్లు బానిసలు కాకుండా చూడాలని, ఆన్లైన్ బెట్టింగ్లు చెడు వ్యసనాలు వలన యువత పక్కదోవ పడుతారని వారిని నివారించడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర- ముద్దనూరు : మండల కేంద్రం అయినా ముద్దనూరు లో 2023-24 ఆర్థిక సంవత్సరము గ్రామీణ ఉపాధి హామీ పనులకుగాను సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం ముద్దనూరులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూలీలతో చేసినటువంటి డిఓపిలు, డీసెల్టింగ్ పనులు,సోక్ పిట్స్, పంచాయతీరాజ్ ద్వారా చేసినటువంటి సచివాలయ బిల్డింగులు, సిసి రోడ్లు, హౌసింగ్ డిపార్ట్మెంట్ 90 రోజుల పని దినాలు గురించి శనివారం ఈ ప్రజా వేదికలో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఆదిశేషా రెడ్డి , జిల్లా విజిలెన్స్ అధికారి రామలింగేశ్వర రెడ్డి, ఎంపీడీవో ముకుంద రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసరు మధుసూదన్, సోషల్ ఆడిట్ ఎస్ ఆర్ పి కాంతయ్య, పంచాయతీరాజ్ ఏఈ మునికుమార్, హౌసింగ్ ఏఈ గురురాజ, ఏ.పి.ఓ గంగయ్య , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు, కూలీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన కలిగి వుండాలి

విశాలాంధ్ర-చెన్నూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారంగా, జి. శ్రీదేవి సూచనల మేరకు కడప మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎల్ వెంకటేశ్వర్లరావు మరియు నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి గరికపాటి దీనబాబు, మండలంలోని చిన్న మాచపల్లి నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మరియు రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోక్సో చట్టం అంటే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, 2012, ఇది పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించబడింది. ఈ చట్టం పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించేందుకు, మరియు బాధితులకు మద్దతు ఇచ్చే వ్యవస్థను, నేరస్థులను పట్టుకోవడానికి మెరుగైన పద్ధతులను నిర్దేశిస్తుంది. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డి గంగిరెడ్డి మరియు యన్ సునీత ,చిన్న మాచుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ పి ఉమామహేశ్వరి మరియు రామనపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తాం:చమర్తి

చమర్తి ఆధ్వర్యంలో అట్టహాసంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: భూమి మీద సూర్యచంద్రులు ఉన్నంతవరకు పసుపు జెండా తొలికోడి గుండెల్లో చిరుస్థాయిగా నిలుస్తుందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి వందన స్వీకారం చేశారు. అనంతరం కార్యకర్తల నడుమ ఎన్టీఆర్ అమరహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు బాపనయ్య నాయుడు, యువ నాయకులు అజయ్ నాయుడు, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, జగదాంబ పాండురాజు, మహిళా నాయకురాలు దాసరి రాజు వాణి శంకర్ పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : కుష్టి వ్యాధి నివారణకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిషనర్ డాక్టర్ నాగ ప్రదీప్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు మండలంలోని మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలను సందర్శించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిషనర్ ప్రదీప్ కుమార్ నాయక్ మాట్లాడుతూ కుష్టి వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలు అందించడానికి వాటికి సంబంధించిన సలహాలు సూచనలు వైద్యులకు మరియు సిబ్బందికి అందించారు. మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధికి గురి అయిన చికిత్స పూర్తయిన 12 మంది లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ లెప్రసి డాక్టర్.ఎస్.దేవసాగర్, డిఎల్టిఒ రవిబాబు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్. శివప్రసాద్రెడ్డి, జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా, వైద్యులు డాక్టర్ చంద్రకళ,డాక్టర్. తస్మియా, ఐసిటిసి కౌన్సిలర్ ప్రతాప్ కుమార్,పి.టి.విక్టర్ మనోహర్,డిపిఎంఓ శ్రీనివాసులు, సూపర్వైజర్లు ఓబులేసు, ఏఎన్ఎమ్స్ ఆశాలు వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

తెలుగు జాతి గర్వపడే పార్టీ తెలుగుదేశం పార్టీ

జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : భారతదేశంలోని తెలుగు ప్రజల గుండెచప్పుడులా తెలుగు జాతి గర్వపడేలా ఎదిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మరియు పట్టణంలోని పలు వార్డులలో టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి,టిడిపి నాయకులు యూత్ నాగేశ్వర్ రెడ్డి, నవనీష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నా రాజకీయ చరిత్రలో ఏ తప్పు చేయలేదు :మేయర్ సురేష్ బాబు

నాపై కుట్రపూరిత ఆరోపణలు -షోకాజ్ నోటీసుకు సమాధానం ఇస్తాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నా 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నేను ఏ తప్పు చేయలేదని నా పైన కుట్ర పూరితమైన ఆరోపణలను ఎమ్మెల్యే మాధవి చేయడం హాస్యాస్పదంగా ఉందని మేయర్ సురేష్ బాబు పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మేయర్ కుర్చీ పక్కన ఎంఎల్ఏ మాధవికి కుర్చీ వేయలేదన్న అక్కసుతో రాజకీయకక్ష సాధింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు చిన్న మచ్చ కూడా లేకుండా నీతి, నిజాయితీగా నడుచుకుంటూ ఉన్నామని తెలిపారు. అవినీతికి ఆజ్యం పోసే టిడిపి నేతలు తన పైన ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా దాదాపు 80 లక్షల రూపాయలు వర్కులకు బిల్లులను చేసుకునే సంస్కృతి టిడిపికే ఉందని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో నీరు చెట్టు కింద పనులు చేయడం అక్రమమని చెప్పారు. ఎలక్షన్ ముందు అఫిడవిట్ కు సంబంధించిన వివరాలను అఖిలపక్ష సమావేశంలో అందరి తరపున తెలిపి కానీ, దాంట్లోని వివరాలను బయటకు తీయాలని, కమిషనర్తో కుమ్మక్కై టిడిపి నేతలు వివరాలను బయటకు తీస్తారని పేర్కొన్నారు. టిడిపి, వివరాలను బయటకు తీసిన అధికారిపై కోర్టుకు వెళతానని చెప్పారు. నా కుమారుడు కాంట్రాక్ట్ చేస్తున్నాడని అధికారులు ఎప్పుడూ తన దృష్టికి తీసుకురాలేదని తెలిపారు. చేసిన రూ.30లక్షల పనులకు రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి కడప ఫైలాన్ సర్కిల్లో నిర్మించిన ఆర్ఎస్ఆర్ కాంప్లెక్స్ కోసం 4 సెంట్ల స్థలాన్ని ఆక్రమించుకున్నారని, కోర్టుకు పోయి స్టే తెచ్చారని తెలిపారు. కడప నగరాన్ని అభివృద్ధికి చేయాలనే లక్ష్యంతో ఐఎఎస్ అధికారిని నియమించామని తెలిపారు. టిడిపి వచ్చిన తరువాత ఎంఎల్ఏ బంధువును కమిషనర్ వేసుకున్నారని విమర్శించారు. వైసీపీ పాలకవర్గంలో పూర్తయిన పనులకు టిడిపి నాయకులు టెంకాయలు కొడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా పని చేసిన శ్రీనివాసరెడ్డి తండ్రి రాజగోపాల్ రెడ్డి హయాం నుంచి రాజకీయాలు చేస్తూ ఉన్నామని చెప్పారు. ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీలోకి మారిన చరిత్ర వారికే దక్కుతుందన్నారు. 4 సెంట్ల స్థలాన్ని ఆర్ఎస్ఆర్ కాంప్లెక్స్ కోసం ఆక్రమించారని పేర్కొన్నారు. ఈ విషయంలో కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నారని తెలిపారు. లక్ష్మీరంగ సర్కిల్, ఎర్రముక్కపల్లె వద్ద కొందరిని బెదిరించి కార్లను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. ఎంఎల్ఏ కొడుకును క్రికెట్ బోర్డు సభ్యునిగా చేసుకునేందుకు కొందమంది సభ్యులను ఎంఎల్ఏ ఇంటిలో నిర్బంధించారని చెప్పారు. విలువలతో రాజకీయాలు చేస్తున్నామని అందుకు తమ ఆస్తులు కరిగిపోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, నాయకులు పాక సురేష్, బసవరాజు, మల్లికార్జున, మక్బూల్ బాషా, శ్రీ రంజన్ రెడ్డి, కె.బాబు, రామలక్ష్మణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి ఖ్యాతిని పెంచిన ఎన్టీఆర్

ఘనంగా 43వ తెదేపా ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- సుండుపల్లి : తెలుగు జాతి జాతిని పెంచిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుకు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కల్లె రెడ్డెప్ప ఆధ్వర్యంలో నాయ కులు ఘన నివాళులు అర్పించారు, తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు అనంతరం విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి శివరామ నాయుడు,బెల్లాల రమణ,ఎల్ వి రమణ, చంద్రమౌళి, మాజీ ఎంపిటిసి మోహన్ బాబు నాయుడు, మాలేపాటి సురేష్ నాయుడు మస్తాన్ శెట్టి,సుబ్బరాము,ఓబులేసు, శివరాం,సురేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పెద్దమండ్యం : పెద్ద మండెం మండల తంబల్లపల్లి నియోజక వర్గం టిడిపి ఇన్చార్జి శ్రీ దాసరి పల్లి జయ చంద్రారెడ్డి గారి ఆదేశాల మేరకు పెద్దమండ్యం మండలం పెద్దమండ్యం గ్రామంలో బస్టాండ్ కూడలి వద్ద టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూజలు నిర్వహించి పార్టీ పతాకాన్ని ఎగురవేసివేసి కార్యకర్తలు నాయకులు ప్రజలకు 43వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండ్లు, స్వీట్లు పంచడం జరిగింది.సిద్దవరం లో మాజీ మండల అధ్యక్షుడు నానబాల ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షులు గంగాధర్. సీనియర్ నాయకులు సుబ్బయ్య. చల్లపల్లి వేణుగోపాల్ రెడ్డి. హాసిన్ సాబ్. కాలేషా .వీర నాగయ్య. రఘురామిరెడ్డి. తుమ్మల మహేశ్వర. చల్లపల్లి పవన్ కుమార్ పవన్ కుమార్ యాదవ్. ముసలికుంట హరి. సూరిబాబు మణికంఠ మల్లికార్జున సుదర్శన్ యాదవ్. ఓబులేష్ యాదవ్. చలపతి నాయుడు. లక్ష్మినారాయణ. జిట్టా రమణ తమ తమ గ్రామాలలో పార్టీ కార్యకర్తలు తో కలిసి పార్టీ జెండా ఎగురా వేసి మిఠాయి లు పచ్చారు ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రంగసముద్రం పంచాయతీలో రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ నాయుడు ఆధ్వర్యంలో అయన కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43వ వసంతాలు పూర్తిచేసుకుని రోజు రోజుకు ప్రజల హృదయాలలో నిలిచిపోయిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కల్వకూరి చిన్న వెంకట సుబ్బయ్య, శివశంకర్, కేశవ, రమేష్, బండి ఓబులేసు, పాపయ్య, నాయబ్, శివ, రాజేష్, శ్రీనివాసులు, మురళి, శ్యామ్, సుధాకర్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని తాసిల్దార్కు వినతి

ప్రభుత్వ స్థలాన్ని గ్రామ ప్రజల అవసరాలకు కేటాయించండి

విశాలాంధ్ర -సుండుపల్లె : మండలం కేంద్రానికి సమీపంలోని రాచంవాండ్లపల్లి సమీపంలో రాయచోటి ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని శనివారం మండల తాహసిల్దార్ దైవాదీనం కు వినతిపత్రం గ్రామస్తులు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచంవాళ్ల పల్లెకు చెందిన శ్రీరాములు అనే వ్యక్తి ఆక్రమించుకొని కంచవేశారని ఆ స్థలంలో మేము సంక్రాంతికి,వినాయక చవితికి దైవ కార్యక్రమాలు చేయాలన్నా అడ్డుపడుతున్నాడని, ప్రభుత్వ స్థలాన్ని గ్రామ ప్రజల అవసరాలకు కేటాయించాలని కోరారు.

రాజకీయాన్ని సామాన్యులకు చేరువ చేసింది తెలుగుదేశం పార్టీ

ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయకత్వంలో పేదల అభ్యున్నతికి కృషి -మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

విశాలాంధ్ర – ఖాజీపేట: రాజకీయాన్ని సామాన్యులకు చేరువ చేసింది తెలుగుదేశం పార్టీయే నని తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటి చెప్పి 43 సంవత్సరాలు అయ్యిందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం,వారి సంక్షేమం కోసం వేదికగా మారి,అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా,చంద్ర బాబు లక్ష్యాలకు ఆదర్శంగా 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలుగు దేశం పార్టీ గ్రామ గ్రామాన పసుపు జెండా ఎగరవేసి హట్టహాసంగా వేడుకలు నిర్వహించు కొంటున్నారని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 ఏళ్ల క్రితం ఆత్మగౌరవం కోసం, బడుగుల అభ్యున్నతి కోసం వేసిన అడుగు నేడు ప్రపంచంలోనే తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని తెలిపారు. ప్రజలతో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇదే స్ఫూర్తితో ప్రజలకు మేలు చేసేందుకు నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నేడు టిడిపి జెండా పండుగ, రేపు తెలుగు జాతి ఉగాది పండుగ,ఎల్లుండి ముస్లిం సోదరుల రంజాన్ పండుగ కలిసి రావడం ఎంతో సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కి నివాళులర్పించిన మేడా విజయ్ శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రాజంపేట బైపాస్ లోని టిడిపి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి దివంగత నేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనా రాయణ లతోపాటుపెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానక్‌కు ఎంపికైన గుండ్లూరు విద్యార్థిని మౌనిక

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని గుండ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తున్న మౌనిక ఇన్స్పైర్ మానక్ సైన్స్ నామినేషన్ కు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బచ్చోటి హరినాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 నామినేషన్స్ లో భాగంగా జిల్లా స్థాయికి తమ పాఠశాల విద్యార్థిని ఎంపిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇన్స్పైర్ మానక్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మౌనికను అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు సంజీవ ప్రసాద్, నాగలక్ష్మి మరియు ఉపాధ్యాయులు కృష్ణంరాజు, కృష్ణాచారి, రాఘవులు, సుబ్రహ్మణ్యం, యస్వంతి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పేదల కోసమే పుట్టిన పార్టీ :ఎంపిపి

విశాలాంధ్ర-చెన్నూరు : పేదలకు ఆసరాగా ఉండేందుకోసం పేదల కోసమే పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మండల అధ్యక్షులు కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ జెండా ఎగురవేశారు. అనంతరం అధ్యక్షుడు మాట్లా డుతూ నాలుగు దశాబ్దాలుగా ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగు దేశం పార్టీయేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, కేసీ కెనాల్ డీసీ ప్రెసిడెంట్ బుజ్జన్న, రామన శ్రీలక్ష్మి, రైతు సంఘం నాయకులు మల్లికార్జున రెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్ హుసేన్, కొండపేట మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, కల్లూరి ఓబుల్‌రెడ్డి, సుబ్బయ్య, కుంచం నాగేశ్వరరెడ్డి, ఖాజాహుసేన్, మంజూర్ అహ్మద్, చెన్నూరు రాంప్రసాద్, బాలకృష్ణారెడ్డి, కొండపేట పవన్, చెన్నయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి సుబ్రమణ్యం ఆదేశాలతో రాజంపేట లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదట రైల్వే స్టేషన్ రోడ్ లో నీ కేంద్ర తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం లీగల్ సెల్ అధ్యక్షుడు మరియు ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీ నారాయణ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు గీతాంజలి వెంకట రమణ,మాజీ మండల అధ్యక్షులు కొండయ్య నాయుడు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, చంగల్ రాయుడు, మేకా నరసింహులు, దియ్యాల రమణ, దగ్గుపాటి రవి, తల్లి శెట్టి రమేష్ గుప్త, అంజి బాబు, బ్రహ్మయ్య ఆచారి, చల్ల సుధాకర్, ఉద్దండపు సుధాకర్, వరదయ్య, చంద్ర, అబ్బిగారి గోపాల్, రోహిత్, సతీష్, హరి,కృష్ణ, వెంకయ్య,వీరాంజనేయ రెడ్డి, అల్లూరి వెంకయ్య, ఈశ్వరయ్య, కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఊటుకూరు సతీష్ రాజు, సుబ్బ రాయుడు, రాజు,బాల సుబ్రమణ్యం, లక్ష్మీ నారాయణ తదితరులు తెలుగుదేశం జండా ఎగరవేసి చేశారు. రాజంపేట మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో తెలుగుదేశం నాయకులతో కలిసి పెద్ద ఎత్తున తెలుగుదేశం జండా ఎగురవేశారు.

తెలుగుజాతి ఆత్మగౌరవం కోసమే టిడిపి ఆవిర్భావం

విశాలాంధ్ర- పులివెందుల: తెలుగుజాతి ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించిందని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి కొనియాడారు. పట్టణ పరిధిలోని ఎమ్మెల్సీ స్వగృహంలో శనివారం 43వ టిడిపి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణములో తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజివేముల వీరారెడ్డి కాలేజ్ ఆవరణలో పార్టీ ఆఫీసు నందు తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ, టిడిపి సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి తెలుగుదేశం జెండాను ఎగరవేసి ఘనంగా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి దేహశుద్ధి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ శివనగర్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై టీచర్ అన్వర్ అసభ్యంగా ప్రవర్తించాడు. శనివారం విద్యార్థిని తల్లిదండ్రులు బంధువులు చితకబాదారు. విద్యార్థిని ఇంట్లో విషయం తెలపడంతో స్కూలు వద్దకు చేరుకుని టీచర్ ని విద్యార్థిని తల్లి దండ్రులు బంధువులు చితకబాదారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి అర్బన్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ కమ్మవారిపల్లెలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం తన సొంత తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు భారీ జన సమూహంతో బాణాసంచా పేల్చి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావుగారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తదనంతరం కేక్ కటింగ్ చేశారు. యువ నాయకులు చెరుకూరి రవికుమార్ నాయుడు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు చెరుకూరి రవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పేద ప్రజల వైపు నిలుస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజల అభ్యున్నతి కోసం తీసుకురావడం జరిగిందన్నారు. ఎప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఉగాది, రంజాన్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మత సామరస్యానికి ప్రతీక ఉగాది, రంజాన్ అని సమిష్టి విద్యాలయ కరస్పాండెంట్స్ కరీముల్లాఖాన్, అమరావతి పేర్కొన్నారు. శనివారం కరస్పాండెంట్స్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ సమీపంలోని సమిష్టి విద్యాలయంలో జరిగిన రంజాన్, ఉగాది వేడుకలలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు. సర్వమతాల సారాంశం ఒక్కటేనని అన్నారు. రంజాన్ ప్రాముఖ్యతను, ఉగాది విశిష్టత గురించి విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చారు. ఉగాది మరియు రంజాన్ సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఉల్లాసంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఇంఛార్జి మరియు ఉపాధ్యాయులు స్వర్ణలత, లక్ష్మి, హిమబిందు, నజీరా, పిఇటి బాలసుబ్బయ్య,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది మరియు రంజాన్ తోఫా పంపిణి

విశాలాంధ్ర-పీలేరు : మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 5 సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మేము సైతం చైర్మన్, షైక్ షాహింషా తెలిపారు. అదే తరుణంలో ప్రతి సంవత్సరం హిందూ ముస్లిం నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా మరియు ఉగాది తోఫా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, అమరేంద్ర నాయక్ దుర్గా గ్యాస్ అధినేత,మేము సైతం గౌరవ అధ్యక్షురాలు ఏ వి ఆర్ ప్రిన్సిపాల్ శోభ, షమ, మేము సైతం గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, పులి శ్రీనివాసులు స్టేట్ ప్రెసిడెంట్, కరాటే దామోదర్ మేము సైతం అడ్వైజర్, మేము సైతం చైర్మన్, షైక్ షాహింషా, సెక్రెటరీ మోదిన్ భాష బాబు, ట్రెజరర్ షాజహాన్, జాయింట్ సెక్రెటరీ, కలకడ బాబు, వర్కింగ్ సెక్రటరీ అత్తర్ రిజ్వాన్, ప్రోగ్రాం మేనేజర్ మహమ్మద్ ఆదిల్, వాలంటరీ ఇంచార్జ్ సుహేల్, జావిద్, పీలేరు టౌన్ ఇంచార్జ్ బోదేషా, గణేష్, జీవు రాజేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర- పీలేరు : వాల్మీకిపురం పంచాయతీ పరిసర పంచాయతీలలో ప్రభుత్వ నిబంధనలు భే ఖాతరు చేస్తూ అక్రమంగా అనధికారికంగా వేసిన లేఔట్లపై పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప డిమాండ్ చేశారు.వాల్మీకిపురం పంచాయతీ పరిధిలో అక్రమ లే అవుట్లను అధికారులు గుర్తించి ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్మీకిపురం ఎంపిడిఓ కార్యాలయంలో ఈఓ ఆర్ డి సుధాకర్ రెడ్డి కి ఏఐటీయూసీ , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలు, ప్రభుత్వ భూములు ఆక్రమించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ దనార్జనే ధ్యేయంగా వెంచర్లు ఏర్పాటు చేసిన రియల్టర్లపై పంచాయతీ అధికారులు పోలీసు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాల్మీకిపురం పంచాయతీ సర్వే నంబర్ 130,131,129పార్ట్,121 పార్ట్ లో వ్యవసాయ భూములు కన్వర్షన్ చేయకుండా, పంచాయతీకి స్థలం ఇవ్వకుండా పంచాయతీ అప్రూవల్ లేకుండా అనధికారికంగా వేసిన లే అవుట్లను అధికారులు విచారణ జరిపి రియల్టర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అక్రమ లేవుట్లలో ప్రజలు స్థలాలు కొనుగోలు చేసి మోసపోవద్దని అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, వెంకటేష్,ఆదిత్య, గంగాధర్ నాయుడు,హరి తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతాయి

విశాలాంధ్ర-రాయచోటి:పండుగలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతాయని ప్రభుత్వ తెలుగు భాష ఉపాధ్యాయుడు రామచంద్రారెడ్డి అన్నారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ముందస్తు శ్రీ విశ్వావసునామ ఉగాది పండుగ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉగాది పండుగ విశిష్టత గురించి మాట్లాడుతూ యుగం ఆరంభమైన రోజు ఉగాది అని, పురాణాలలో ధర్మరాజు, శ్రీరామచంద్రుడు ఉగాది పర్వదినం రోజున పట్టాభిషేకం పొందారని, అప్పటినుండే ఈ ఉగాది పండుగకు విశిష్టత కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తెలుగు పద్యాలను పాడి, సులభమైన రీతిలో భావాలను తెలియజేశారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగ వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రామసముద్రం : స్థానిక చెక్పోస్ట్ కూడలిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ కొండూరు నారాయణరెడ్డి గౌని వారి శ్రీనివాస్ గౌడ్ మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి రెడ్డప్ప రెడ్డి రామకృష్ణ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 12 డివిజన్ సానపు రెడ్డి హరినారాయణ రెడ్డి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. రాష్ట్ర వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వివిఎస్ అమీర్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీ చైర్మన్ జి.ఎల్ లక్ష్మి రెడ్డిలు హాజరయ్యారు. కడప తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు సానపు రెడ్డి శివకొండారెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవం దశ దిశన వ్యాపింపచేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నక్కల శివరాం, జిల్లా క్రిస్టియన్స్ అధ్యక్షుడు ప్రేమ కుమార్, 12వ డివిజన్ కమిటీ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్, ఒకటో డివిజన్ అధ్యక్షుడు మురికినాటి రామాంజనేయులు, 47 డివిజన్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, తెలుగు యువత మాజీ నగర అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గంగరాజు, అల్లాబకాష్, స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కడప రోడ్డులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుక జరిగింది. కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్.సంజీవరెడ్డి చేతుల మీదుగా స్థానిక పీహెచ్‌సీలో రోగులకు మజ్జిగ పంపిణీ చేశారు.

రిమ్స్‌లో అన్నదానం

విశాలాంధ్ర-కడప : ఏటూరి లక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కడప నగర శివారులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రిమ్స్‌లో శనివారం 600 మంది పేదలకు అన్నదానం చేశారు. కడపలోని15వ డివిజన్ చెర్లోపల్లి గ్రామంలోని ఏటూరి లక్ష్మమ్మ 4వ వర్ధంతి సందర్భంగా ఏటూరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటూరి నరసింహారెడ్డి,ఏటూరి పాల్ రెడ్డి,ఏటూరి చంద్రారెడ్డి,ఏటూరి పెంచల్ రెడ్డి,కొడళ్లు, కూతుర్లు,మనవళ్ళు,మనవరాళ్లు,కుటుంబ సభ్యులు మరియు బంధువులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం సోమిరెడ్డి పల్లె, మల్లేపల్లి, నందిపల్లె పంచాయతీలో ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూటమి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడం జరిగినది. ఈ సందర్భంగా చెన్నుపల్లె సుబ్బారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43వ వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పలు చోట్ల కేకులు కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు. రోజు రోజుకు ప్రజల హృద యాలలో నిలిచిపోయిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నారా చంద్రబాబునాయుడు పార్టీ కోసం పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తామన్నారు. మైదుకూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లటూరు సాంబశివారెడ్డి పూజా, శివ, చిలమల నారాయణ యాదవ్ వేమి రెడ్డి, ముని రెడ్డి,లగసాని గంగరాజు, సుధాకర్ యాదవ్ నాగయ్య యాదవ్ రమేష్ పట్టాభి నాయుడు, గంగయ్య, వీరయ్య, బాల దుగ్గిరెడ్డి, బద్రి శివ,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమంను విజయవం తం చేశారు.

పేదల కోసమే టీడీపీ ఆవిర్భావం

రాష్ట్ర నేత సూర్యాపేద్దిరాజు

విశాలాంధ్ర -మైలవరం : పేదల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ ని ఆవిర్భవించిందని టీడీపీ రాష్ట్ర న్యాయ విభాగ కార్యవర్గ సభ్యులు సూర్యాపేద్ది రాజు టీడీపీ నేతలు సింగనపల్లె చంద్రశేఖర్ రెడ్డి, రామగోవింద్ యాదవ్ అన్నారు. మండలంలోని వద్దిరాల గ్రామంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద టీడీపీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ టీడీపీ ద్వారానే తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయని తెలిపారు. నందమూరి తారక రామారావు ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రములో పాలన సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలరాజు యాదవ్,అల్లూరాజు గంగాధర్ యాదవ్, ఉపేంద్రనాథ్ రెడ్డి, నిలికంఠ రెడ్డి, రామగోవింద్ యాదవ్, లక్ష్మన్న, హరి మొదలైన వారు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్

- మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వైద్యులు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ఏప్రిల్ 7వ తేదీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, ఇతర వైద్యులు మంత్రి కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి సంబంధించి కొత్త సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని, 7న కొత్త సభ్యులతో ప్రమాణస్వీకారం చేయటం జరుగుతుందన్నారు. అన్నమయ్య నూతన జిల్లా, రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి కృషి చేసిన మంత్రివర్యులకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, వైద్యులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చేనేత రాష్ట్ర అధికార ప్రతినిధిగా చంద్రమౌళి

విశాలాంధ్ర-మైలవరం : చేనేత విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మైలవరం మండలానికి చెందిన బిడిగించల చంద్రమౌళిని నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చినట్టు చంద్రమౌళి విలేఖరులకు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ చేనేత విభాగం నకు సంబంధించిన సమస్యలపై పోరాటం కొనసాగిస్తానని, చేనేతల అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయం సహకారం అందిస్తానని పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన కడప పార్లమెంటు సభ్యులు శ్రీ వైయస్ అవినాష్ రెడ్డి, శాసనమండలి సభ్యులు శ్రీ పొన్నపు రెడ్డి రామసుబ్బా రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి, వైయస్ఆర్ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండల ప్రజలకు ఎంపీపీ చల్లా గంగాదేవి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరంలో అంతా మేలు జరగాలని ఆమె కోరారు. సకాలంలో వర్షాలు కురవాలని, పసిడి పంటలతో ధాన్య రాసులతో సిరిసంపదలతో తులగాలని ఆమె ఆకాంక్షించారు.

ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కలికిరి: 31 స్థానిక మండల కేంద్రంలో శనివారం క్రాస్ రోడ్ వద్ద మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్ , మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామా రావు పార్టీని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తులసిరెడ్డిని కలిసిన ఎర్రగుంట్ల కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-వేంపల్లి: ఎర్రగుంట్ల కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడప జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సుబ్రమణ్య శర్మ, ఏ.పీ సి.సి. సోషల్ మీడియా మాజీ కో ఆర్డినేటర్ జానకి రాం(సాయి) ,ఎర్రగుంట్ల మండల మాజీ అధ్యక్షులు జయరామ్ రెడ్డి,మంజుల రాఘవ శనివారం వేంపల్లి లో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారం లో ఉన్న టిడిపి కూటమి,ప్రతిపక్ష పార్టీ అయిన వైకాపా పూర్తిగా విఫలమయ్యాయని తులసి రెడ్డి వారితో అన్నారు. మిగతా పార్టీల కంటే గ్రాండ్ ఓల్డ్ పార్టీ అయిన కాంగ్రెస్ మేలని ప్రజలు భావిస్తున్నారని తులసిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

ఆజాద్ సొసైటీ సేవలు అపూర్వం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం ఆజాద్ ఎడ్యుకేషనల్ అండ్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అపూర్వమని విద్యుత్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చాంద్ బాషా అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఉర్దూ పాఠశాలల్లోని 100 మంది పేద విద్యార్థులకు 50వేల రూపాయలు నగదు పంపిణీ చేశారు. సొసైటీ ద్వారా ఆజాద్ అంబులెన్స్ నిరుపేదలకు రోజువారి సరుకుల పంపిణీ, పేద అమ్మాయిల పెళ్లిళ్లకు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంది. ఈ కార్యక్రమంలో ఎం రహీమ్ బేక్ ఆజాద్, సొసైటీ అధ్యక్షుడు షాహుల్ హమీద్, కార్యదర్శి రెహమాన్, కోశాధికారి మొహిబుల్లా, ఉపాధ్యక్షుడు మహమ్మదాలీ, ఇలియాస్ జాయింట్ కార్యదర్శి జాఫరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సకల శుభాలకు నాంది ఉగాది

మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: సకల శుభాలకు నాంది ఉగాది అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. షడ్రుతువులు షడ్రుచుల సమాహారం ఉగాది అని తెలిపారు. చారిత్రక ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించినదీ, శాలివాహనశకం ప్రారంభమైనదీ, శ్రీ మహావిష్ణువు మత్స్యావతారాన్ని ధరించినదీ, శ్రీరామచంద్రుడికి పట్టాభిషేకం జరిగినదీ, ధర్మరాజు కిరీట ధారణ చేసినదీ ఉగాది రోజుననేనని పురాణాలు చెప్పుచున్నాయన్నారు. తీపి, చేదు కలగలిపినదే జీవితం కష్టం, సుఖం ఉంటేనే నిజమైన జీవితమని, ఆ జీవితంలో ఆనందోత్సాహాలని పూయించేందుకు వచ్చేదే ఉగాది అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రమేష్ కుమార్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపికి పట్టు కొమ్మ స్పోర్ట్స్ మల్లి

విశాలాంధ్ర- పీలేరు: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పసుపు జెండా ను మోస్తు,పార్టీని బలోపేతం చేస్తు, సామాన్య కార్యకర్తగా అడుగుడుగి పార్టీ అధికారంలో ఉన్న, లేకున్న అనేక సవాళ్ళను ఎదుర్కొని యువతకు, సీనియర్ లకు స్పోర్ట్స్ మల్లి ఆదర్శంగా నిలుస్తు టీడీపీకి పట్టుకొమ్మగా ఉన్న టీడీపీ యువ నాయకుడుగా, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులుగా మల్లికార్జున (స్పోర్ట్స్ మల్లి)గా పీలేరు తెలుగుదేశం పార్టీ యూత్ లీడర్గా ఉన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ మల్లి విశాలాంధ్ర తో మాటలాడుతూ 42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, నల్లారి అభిమానులకు ఆయన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.

పోట్లదుర్తి వద్ద రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామం నడిగడ్డ శివాలయం సమీపంలో శనివారం మధ్యాహ్నం ఆటో, బైకు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ఓ వ్యక్తికి భుజం వద్ద చేయి విరగగా మరో వ్యక్తి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదోడి చెమట బిందువుల నుంచి పుట్టినదే టిడిపి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పేదోడి చెమట చుక్కల నుంచి పుట్టినదే తెలుగుదేశంపార్టీ అని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి కొనియాడారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం జెండాను ఎగురవేసి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నేతలకు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని శ్లాఘించారు.

లింగాలలో..

లింగాలలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక బస్ స్టాప్ వద్ద టిడిపి నాయకులు టిడిపి జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి, టిడిపి ఇన్చార్జి విశ్వనాథరెడ్డి, గునకనపల్లె అమర్, రాఘవ రెడ్డి, నవీన్, సూర్య ప్రకాష్ రెడ్డి,శివ, గంగాధర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజగోపాల్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో...

సింహాద్రిపురం మండలం బిదినంచెర్ల గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సర పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజమే దేవాలయం -ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీ స్థాపించిన విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్, టీడీపీ మండల ఇంచార్జి మారెడ్డి జోగి రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె పంచాయతీ పరిధిలోని టిడిపి కార్యాలయంలో శనివారం 40వ టిడిపి ఆవిర్భావ వేడుకలు ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, రామమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జి.చంద్రబాబు నాయుడుకి అంతర్జాతీయ పదవి

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె పట్టణానికి చెందిన జి.చంద్రబాబు నాయుడుకి అంతర్జాతీయ పదవి వరించింది. అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ ఇండియా సౌత్ జోన్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శనివారం జి.చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కొరకు తన వంతు కృషి చేస్తానన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి వారి హక్కులు అనుభవించే స్వేచ్ఛ ఉందన్నారు. మానవ హక్కులను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా సంస్థ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు. తనను ఇండియా సౌత్ జోన్ జనరల్ సెక్రెటరీగా ఎంపిక చేసినందుకు మానవ హక్కుల అధ్యక్షుడు ముజాహిద్, కంకణాల పెంచలి నాయుడులకి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన స్నేహితులు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి.చంద్రబాబు నాయుడును పట్టణంలోని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

బాలుడుపై లైంగిక దాడి

విశాలాంధ్ర-సంబేపల్లె: మండలంలోని నారాయణరెడ్డిపల్లెకు చెందిన 9 ఏళ్ల బాలుడుపై అదే గ్రామానికి చెందిన తిరుపతి రమేష్ లైంగిక దాడికి పాల్పడిన సంఘటనలో ముద్దాయిని శనివారం జాతీయ రహదారి ఎర్రగుంట్ల క్రాస్ రోడ్ లో ఉండగా అరెస్టు చేసి వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై భక్తవత్సలం తెలిపారు. పోలీసుల వివరాల మేరకు నారాయణరెడ్డిపల్లికు చెందిన తిరుపతి రమేష్ వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. 28వ తేదీ నారాయణవడ్డిపల్లి చెందిన బాలుడు ఇంటి ముందు సైకిల్ తొక్కుకుంటున్న సమయంలో బాలుడిని అపహరించి అతనిపై లైంగిక దాడికి పాల్పడడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసునులో రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పర్యవేక్షణలో ఎస్ఐ తన సిబ్బంది కలసి ఈ కేసులో తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయి తిరుపతి రమేష్ ను అరెస్ట్ చేసి ముద్దాయి నేరమునకు ఉపయోగించిన బజాజ్ ఆటోని సీజ్ చేసినట్లు తెలిపారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం జరుపుకున్నట్లు మాజీ జడ్పిటిసి మల్లు సర్వారెడ్డి తెలిపారు. ఆంధ్రుల ఆత్మగౌరవ కోసం ఆనాడు 1982 మార్చి29 తేదీ నాడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించడం జరిగిందన్నారు. తెలుగుదేశం 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేశారు. మండల టిడిపి అధ్యక్షుడు చిన్న రెడ్డయ్య యాదవ్, అన్నమయ్య జిల్లా కార్యదర్శి కునాని సుబ్బరాజు యాదవ్ తో పాటు శెట్టిపల్లి చెందిన టిడిపి నాయకులు గున్ని కుంట్లగ్రామ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎక్స్ సర్పంచ్ సిద్ధారెడ్డి, యోగాంజర్ రెడ్డి, రంగారెడ్డి, సుబ్బయ్య, ఐటిడిపి రామరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటరమణ, బలరాం, నాగిరెడ్డిగారిపల్లె గ్రామంలో గోపీనాథ్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు జయరాం రెడ్డి, రవి, మనోజ్ కుమార్ మాదిగ నాగ ప్రతాప్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, పివిన్ కాలనీ గ్రామము నందు మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ మునాఫ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, రామచంద్ర నాయుడు, రహం తుల్లా తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కారు దగ్ధం కేసులో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర -రామసముద్రం: ఈనెల మార్చి 10 తేదీన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ ఇంటి వద్ద ఆయన ఇన్నోవా కారు దగ్ధం కేసులో గుంతలు పేట గ్రామానికి చెందిన శ్రీనివాసులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు రామసముద్రం ఎస్సై రవికుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన శనివారం తెలియజేశాడు గుంతల పేట గ్రామంలో విజయ్ కుమార్ గౌడ్ ఇంటి వద్ద ఉన్న కారు పెట్రోల్ పోసి నిప్పుపెట్టినట్లు తెలిపారు అనుమానాస్పదంగా కేసు నమోదు చేయగా దర్యాప్తులో తేలినట్లు చెప్పారు

ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుద్దాం

కడప కుడ ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుద్దాం అని కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం కోడూరు టౌన్ లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాఘవ రాజపురం గ్రామపంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ సంస్కృతికి కొత్త రాజకీయ వ్యవస్థకు శ్రీకారం చుడుతూ 29 మార్చి1982 లో తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీని స్థాపించి ప్రజాజీవితంలోకి అడుగుపెట్టి తెలుగు ప్రజల చరిత్రను సుసంపన్నం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఏపి ఖాది పరిశ్రమల ఛైర్మన్ కె కోటేశ్వరచౌదరి, సింగమాల రఘునాథరెడ్డి, ముక్కా వరలక్ష్మి,విశాల్

రెడ్డి, సాయివికాస్ రెడ్డి, సింగమాల, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పిఎస్ వేణు,గజ్జల రమణారెడ్డి, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, కట్టా గుండయ్యనాయుడు, సంగరాజు రవికుమార్ రాజు, పంతగాని నరసింహప్రసాద్, కోడూరు జనార్దన్ నాయుడు, కస్తూరి నాగరాజచౌదరి, మౌలా పఠాన్,తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, తల్లెం రమణారెడ్డి, కల్లా చలపతి, కొప్పరపు అరవింద్, గంగరాజు పుష్పలత, సయ్యద్ మెహతాజ్ బేగం, సంజీవ్ గాంధీనాయుడు, నేలపాటి రామచంద్రనాయుడు, యర్రగుంట్ల జయప్రకాష్, గునిపాటి చెన్నరాయుడు తదితరులు 5 మండలాలలో టిడిపి జెండాను ఆవిష్కరించారు.

రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం పార్టీ ఆవిర్భావం

ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి :రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ పెను సంచలనాన్ని సృష్టించిందని మదనపల్లె తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని మదనపల్లె పట్టణంలోని పలు ప్రాంతాల్లో అటహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆయా ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు సర్దార్ పాపారాయుడు షూటింగ్ సమయంలో ఊటీలో 1982, మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన అతి కొద్ది కాలంలోనే దేశంలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో బంపర్ మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ మేరకు మదనపల్లె పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్, మున్సిపల్ కార్యాలయం, నీరుగట్టువారి పల్లి, అన్న క్యాంటీన్, ఎన్టీఆర్ సర్కిల్లో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై సంబరాలు చేసుకున్నారు.

కార్యకర్తల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కార్యకర్తల సంక్షేమం కోసం చేసిన సభ్యత్వ నమోదులో కడప నియోజకవర్గంలో అత్యధికంగా 85వేల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారనీ తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డిలు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కడప నియోజకవర్గంలో తమ స్వంత నిధులతో అత్యధిక సభ్యత్వాలు చేపించిన డివిజన్ ఇంచార్జిలు చిట్టా శివారెడ్డి, రెడ్డి హుస్సేన్, చంద్ర ఓబుళరెడ్డి, లోమడ మోహన్ రెడ్డి, ఖాజా పీర్, మన్సూర్, అశోక్ రెడ్డి లను అలాగే టీడీపీ పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న టీడీపీ కార్యానిర్వహణ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, అశోక్ రెడ్డి, కర్నాటి అమర్నాథ్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

నేడు రేపు పన్నులు చెల్లించవచ్చు: కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు తమ ఆస్తి పన్ను బకాయిలు నేడు, రేపు కూడా చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. 30, 31 తేదీలలో ఉగాది, రంజాన్ పర్వదినాల సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ సెలవు దినాలు అయినప్పటికీ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్లలో తమ పన్ను బకాయిలు చెల్లించే వెసులుబాటు కల్పించామన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

బ్రహ్మంగారి సన్నిధిలో బుల్లి తెర నటుడు సెల్వరాజ్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయాన్ని బుల్లితెర నటుడు, ఆర్యగం సెల్వరాజ్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సిబ్బంది ప్రత్యేక స్వాగతం పలికారు. బ్రహ్మం గారికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని చేపట్టి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బ్రహ్మంగారి కాలజ్ఞానం గురించి అర్చకులు ఆయనకు తెలియజేశారు. దిగవంత మఠాధిపతులు, పెద్ద కుమారులు, వెంకటాద్రి స్వామి, భద్రయ్య స్వామి ఆయనకు సత్కరించి బ్రహ్మంగారి చిత్రపటాన్ని కాలజ్ఞాని పుస్తకాన్ని అందజేశారు. అనంతరం ఈశ్వరి దేవి ఆలయాన్ని దర్శించుకున్నారు. స్వామి నివాసగృహం పోలేరమ్మగుడి, బ్రహ్మసాగరం తిలకించారు. అనంతరం బుల్లితెర నటుడు ఆర్యగం సెల్వరాజ్ మాట్లాడుతూ బ్రహ్మంగారిని దర్శించుకోవడం తనకెంతో సంతోషం ఉందని తన చిన్ననాటి కోరికను ఈ విధంగా తీర్చుకోవడం జరిగిందన్నారు. ఆయన కొన్ని సీరియల్లలో ప్రస్తుతం కొత్త సీరియల్లలో నటిస్తున్నానన్నారు.

గీతాంజలిలో ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గీతాంజలి హైస్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు విద్యార్థుల మధ్య నిర్వహించడం ఎంతో ఆనందదాయకం అని చైర్పర్సన్ శ్రీయారెడ్డి పేర్కొన్నారు. గీతాంజలి హైస్కూల్లో ముందస్తు వేడుకల సందర్భంగా మామిడి ఆకుల తోరణాలు, ఉగాది పచ్చడి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అలాగే రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం విద్యార్థులతో ప్రార్థనలు పాఠశాలలో ఏర్పాటుచేశారు.

ఈకేవైసీతో ప్రజలకు ఇబ్బందులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వం రేషన్ కార్డు దారులు ఈ కేవైసి చేయించుకోవాలని పిలుపునిచ్చింది. అయితే కొన్నిచోట్ల ఈకేవైసీ చేయించుకున్న వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ కేవైసి చేయడానికి ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కానీ ఈకేవైసీ చేసేవారు మాత్రం ఇటు సచివాలయాలలో కాకుండా అటు రేషన్ షాపులలో కాకుండా తెలుగుదేశం పార్టీ నాయకుల ఇళ్లలో చేస్తున్నారని ఇతర పార్టీ వాళ్లు ఈకేవైసీ చేయించుకోవాలంటే వారి ఇళ్లకు పోలేక నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఒకవేళ ఈకేవైసీ చేయించుకోకపోతే తమకున్న రేషన్ కార్డు ఎక్కడ పోతుందోనని భయమేస్తుందని వాపోయారు. ఇదే అదునుగా ఈకేవైసీ చేసేవారు 50 నుండి 100 రూపాయలు వసూలు చేస్తున్నారని అధికారులు స్పందించి ఇటువంటి వాటిని అరికట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకేవైసీ తెలుగుదేశం పార్టీ నాయకుల ఇండ్లలో కాకుండా ఇటు సచివాలయంలో కానీ డీలర్ షాపులలో కానీ ఏర్పాటు చేస్తే ప్రజలందరికీ అనుకూలంగా ఉంటుందని సంబంధిత అధికారులు ఇటువంటి కార్యక్రమాలను గుర్తించి ప్రజలకు తగు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులు వీటిని గమనించాలని అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని వాపోయారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ కేవైసీకి ఏప్రిల్ నెల ఆఖరు వరకు గడువు ఇవ్వడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈకేవైసీ చాలామంది చేయించుకోవలసి ఉండగా ఇటువంటి ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు అనుకూలంగా ఉన్నాయని అధికారులు స్పందించి తెలుగుదేశం పార్టీ నాయకుల ఇళ్లలో కాకుండా ప్రభుత్వ ఆఫీసులలో ఈకేవైసీ పెట్టడం ద్వారా ప్రజలకు అనుకూలంగా ఉంటుందని వాపోయారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని రవాణా,క్రీడా,యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని టీడీపీ నాయకులు మారువేణి ఆనంద్ కుమార్ నివాసంలో ఇచ్చిన తేనీరు విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించి టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి శ్రమించిన నాయకులు,కార్యకర్తలను విస్మరించబోమన్నారు. తాను మంత్రిగా వున్నందున అందుబాటులో లేని సమయంలో మండల ఇంచార్జ్ గా తన సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి ఎప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని,ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి గానీ,తన సోదరుడి దృష్టికి గానీ తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రికి సమస్యలపై అర్జీలు సమర్పించిన ప్రజలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. బాధితుల సమస్యలను ఓపికగా విన్న మంత్రి అకడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో బాధితులు మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.